# ఘోరకలి.

తిలశెట్టి సభాపతిరావు.

శ్యామసుందరుడు ప్రస్తుతము తన మేన మామగారి ఇంటివద్దనే నివసిస్తూ ఆవూరియందే చదువుకొనుచు కాలముగడుపుచున్న విద్యార్థి. పాపము సుందరుని మాతాపితలు చిన్ననాటనే గతించుటచేతనూ, తన సహోదరి కాంతమ్మ అన్నయ్యా! నీమేనల్లుని ఎట్లు చూచెదవో పాల ముంచిననూ నీటముంచిననూ నీదే భారము అని తన మృత్యుకాలమందు చెప్పినమాటలచేతనూ వాసుదేవరావుగారు సుందరుని చాల గారాబముగా పెంచుచుండిరి. వాసుదేవరావుగారు శ్యామసుందరుని మేనమామ బహుధార్మికుడు సుగుణముల కాతడు పెట్టినపేరు. అందుచే ఆతనిని గ్రామస్తులందరునూ వాసుదేవరావుగారిని 'ధర్మాత్ము' లని కూడ సంబోధించుచుండిరి. ఆగ్రామస్తులలో చాల భాగం వాసుదేవరావుగారి నిజనామం తెలియదనేనా అభిప్రాయం. వాసుదేవరావుగారు ప్రస్తుతం తనకు వచ్చిన పింఛనుతో తృప్తితోడనే గౌరవంగా కాలం గడుపుతూ 'ధర్మాత్మా'నామమును సార్థకపరుచుకొంటూ కాలం గడుపుచున్నారు. వాసుదేవరావుగారు తహసీల్దారీ చేసి ప్రస్తుతం ఇంటివద్దనే "రామా, కృష్ణా" అంటూ సుఖంగా తనముద్దుల కూతురయిన సుసీలనూ, మేనల్లుడయిన సుందరుని చూచుకుంటూ ఆనందిస్తూ కాలం గడుపుచున్నారు.

సుసీల వాసుదేవరావుగారి ఏకైక గారాబు ముద్దులపట్టి. ఆమెయొక్క తుమ్మెదల బారు బోలియున్న కేశజాలము; తామర రేకులవంటి బుగ్గలు ఆమెయొక్క ముద్దులొలుకు తీయనిపలుకులు; కల్మషరహితములయిన చూపులు; ఆనందముకలిగించెడు హంసనడకలు తలిదండ్రులకే గాక; బంధువులకు మిత్రులకు ఇరుగుపొరుగువార్కి కూడ ఆనందము కలిగించెను. అందమయిన చిలుక. ప్రతివారునూ అమ్మా సుందరమ్మగారూ (సుసీల తల్లి) సుసీలమ్మగార్ని మేనల్లుడిగార్కిచ్చి పెండ్లిచేయండి. చిలుకగోరింకలవలె బ్రతుకుతారు. అంటూవుండేవారు ఆదేవుని దయ ఏలాగుందో కాని నేనూ కూడా అలాగా అనుకుంటున్నాను. అంటూవుండేది సుందరమ్మ. కాని కీమెహృదయంలో సుసీలను పెద్దవుద్యోగస్తుడికి డబ్బున్నవార్కి ఇచ్చిన సుఖపడుతుంది కాని ఆస్తిలేదు పాస్తిలేదు వుద్యోగంలేదు. పనిలేని ఈసుందరుడికిచ్చిన నాకూతురేం సుఖపడుతుంది అని ఆలోచిస్తూయుండేది. వాసుదేవరావుగార్కి కూడ సుందరుడికి ఇచ్చిన సుఖపడుతుంది. ఇద్దరూ పెండ్లయినా కూడా నాదగ్గరనే వుంటారు. పైవార్కి ఇస్తే పిల్లనువదలి వేయవలసి వస్తుందని; చిన్నప్పటినుంచీ సుసీలా సుందరుల ఆటపాటలు; స్నేహము ఇప్పటవరకూ చూస్తూవున్నారు కాబట్టి పైవార్కి సుసీలనిచ్చి పెండ్లిచేయ ఇష్టంలేదు.

సుసీలాసుందరులు కూడా చిన్నప్పటినుండియూ ఒకేబడియందే చదువుచూ; సాయంసమయమందు వారితోటయందు ఆడుకొనుచూ; హాస్యపు పలుకులచే ఒకరినొకరు నవ్వించుకొనుచూ చాల ప్రేమగానుండిరి. కొన్నాళ్ళకు వీరిద్దర్కి కూడ పదుమూడేండ్లు దాటినవి. వారివయసుతో బాటు ప్రేమకూడ దినదినాభివృద్ధిపొందివారిద్దరినీ గాఢానురాగులైనట్లు చేసెను. అందుచే

పెద్దవుచూ ఎల్లప్పుడూ తోటయందో; ఇంటియందో కథలు చెప్పుకొనుచూ పాటలుపాడుకొనుచూ కాలముగడుపుచూ ఒకరి నొకరెడబాయకుండిరి. ఒకటి రెండుసార్లు సుందరుడు, సుసీలా నన్ను పెండ్లి ఆడెదవా లేదా అని అడిగిన, బావా తప్పక పెండ్లి ఆడెదను అని చెప్పెడిది. సుసీలా మీ తలిదండ్రులు నావంటి అభాగ్యునికి, దిక్కుమాలినవానికి నిన్నిచ్చి పెండ్లిచేతురా అనిన బావా ఏల వేయిమాటలు కులవలె నుండు పలుకులు నే జెప్పుచున్నాను వినుము. ఈజన్మమునందు నిన్ను పెండ్లాడకపోయినచో వెంటనే నీన్నే నావచ్చు జన్మయందు భర్తగా జేయుమని దేవుని ప్రార్థిస్తూ ప్రాణముల విడచెదను. అనిన సుందరుడు సంతోషమును పట్టజాలక గాఢముగా కౌగిలించుకొని చుంబించుట కూడ మామూలే. ఏం బావా తప్పుకాదా అని విదలించుకొని దూరము పారిపోవుట కూడ మామూలే కొన్నాళ్ళకు సుందరుడు చదువుచాలించాడు. వాసుదేవుడుగారి కుండు పలుకుబడిచే ఆయన ప్రయత్నించి ఎట్లో సుందరునికి తాను చేసిన తహసీల్దారీవుద్యోగమే ఇప్పించిరి. సుందరుడు వుద్యోగములో ప్రవేశించి దానిలోనుండు గుప్తక్రియలన్నియూ నేర్చుకొన్న తర్వాత ఆవూరినుండి ఇంకొకగ్రామం బదిలీచేసారు. సుందరుడు వెళ్లునప్పుడు సుశీలను విడువలేక విడువలేక ఎట్లో విడిచి వెళ్ళాడు.

కొన్నాళ్ళయింది. ఇప్పుడు సుసీలకు పదునారేండ్లు. తలిదండ్రులు ఆమెకు పెండ్లిచేయ నిశ్చయించిరి. కాని సుందరమ్మగారు వాసుదేవరావుగారి మాట పడనీయక ఒక పెద్దవుద్యోగస్థునకు కన్యాదానముచేయ నిశ్చయించిరి. పాపము వాసుదేవరావుగారేమి చేయగలరు. తనవి ఒప్పుకొనిరి. పెండ్లి నిశ్చయమయినది. కాని సుశీలకు మనస్సిమితము లేకుండెను. ఇన్నాళ్ళనుండియూ మనసార ప్రేమించినవానిని వదలి ఇప్పుడు ఇంకొకని పెండ్లాడుటయా. ఛీ అట్లుచేయుటకన్న ప్రాణములు బాయుట మేలని ఎంచి తన ముద్దులబావకు వుత్తరము వ్రాసి పోస్టులో బడవైచెను. ఉత్తరమందగనే సుందరుడు విచారముతో కృంగి ఆహా కాల మెంతటఅసూయత గలది. ఎంతటిగొప్పవారినైననూ బీదవానిగా జేయుటలో గొప్పదిగదా. ఇప్పుడేమి చేయుదును. సరియే పోయి సుసీలనుకలసికొని కర్తవ్యమాలోచించెదగాక అని బయలుదేరి పెండ్లి రేపనగా మేనమామగారి గ్రామము ఈరాత్రి జేరి వూరిబయటనున్న చెరువుదగ్గరకు వచ్చి "నేనిప్పుడు సుసీల నెట్లుచూతును. వారందరూ పెండ్లిహడావడి యందుందురుగదా. పోనీ యింటికిపోదునా ఛీ యింతదూరము వచ్చి వెనుదిరిగిపోవుటకంటె వచ్చుజన్మమునకైనా సుసీలనే పత్నిగా జేయుమని దేవుని ప్రార్థించుచూ ప్రాణములు బాయుట మేలనిఎంచి తనమొలనున్న చిన్నకత్తిని దీసి ఖడ్గమా మాదాంపత్యమునకు నీవే కారణమవు అని పొడుచుకొని క్రిందపడి హా సుశీలా! సుశీలా అనుచూ మరణించెను.

ఆరాత్రియందే ఆసమయమునందే సుశీలకూడ యింకొకనిని గూడి తుచ్ఛముఅనుభవించుటకంటె తనప్రాణములను చాలించుకొనుటయే సుఖమని యెంచి ఆచెరువుఒడ్డునకే వచ్చి వెన్నెలకాంతియందు కడుదాపున కాన్పించుచున్న వస్తువును జూచి ఆశ్చర్యపడి దగ్గరకుపోయి చూ[illegible]గ్భ్రమజెంది. ఆ! ఏమి! నాముద్దులబావ. ఇది కల

565

యా కాదు కాదు నిజము ముమ్మాటికీ నిజము. నాకొరకై నాబావ ప్రాణములను విడచెను. నామీదనుండు ప్రేమచే అసువులబాసె ఆహా ప్రేమఎంత చెడ్డది. హా మనోహరా! సుందరా అని అతనిపైబడి ఏడ్చుచూ గుండెలలోనున్న ఖడ్గమునుతీసి ఆహా ఖడ్గమా ఎంతమంచిదానవు మాయిద్దరనూ కలిపినదానవు నీవేకదా. బావా నేనుకూడా వచ్చుచున్నాను. అనుచూ కూడను అని తానును పొడుచుకొని మరణించె ఆహా ప్రేమఎంతచెడ్డది. యిరువురును ఒక్కదఫా అన్యోన్యప్రేమచే ప్రాణములు విడిచిరి. కాబట్టి ఓ భారతపురుషులారా ప్రేమకు మీరుకూ జిక్కవకుడు. చూచితిరా సుశీలాసుందరుల ఆఖరుదశ. యిక శెలవు మళ్లీ కలుద్దాం. ఆఖరువాక్యానికి కోప్పడకండి. Good bye

---

# తేఁటి వలపు.

శబ్బిసు సత్యనారాయణ రావు.

ఈష్టర్ శెలవులపట్టంచేత వైజాగ్ పోతున్నాను. సాధారణంగా ప్రయాణం చేసే విలాసపురుషులకు బెడ్డింగు, సూటుకేసు తప్ప మరేమీ వుండదు. నేను యింటర్ క్లాసు సింగిల్ కంపార్టుమెంటులో నా బెడ్డింగ్‌తో సహా ప్రవేశించాను. బెడ్డింగ్ మీద మేనువాల్చి సిగరెట్టు ముట్టించాను. సిగరెట్టు అతిచలాక్‌గా కాలిపోతూంది కాలటంలో దాని పరిమళం వెల్లడిచేస్తూ కాలుతూంది. "తులం 5 రూపాయల కస్తూరైనా యింత పరిమళంగా వుంటుదా?" అన్న సందేహం కలిగింది. చేతిలో "Film news" (ఫిల్మ్ న్యూస్) పత్రికను తిరగవేస్తూన్నాను. గోదావరిస్టేషను విడిచిపెట్టడానికి పాసింజరు బండికి 5ని॥ టైముంది. చాలాహడావుడిగా సూటుకేసు పట్టుకొని వొకాయన 17 సం॥ వయస్సుగల అమ్మాయిని వెనక తీసుకొని తిన్నగా నేనున్న కంపార్టుమెంటులోకి ప్రవేశించాడు. అతను గవర్నమెంటు సర్వీసునుంచి "రిటైరు" అయినట్టుగా కనబడుతున్నాడు. సూటుకేసాక దగ్గఱుంచి, అమ్మాయికి స్థానం కనపర్చి, తానొకదగ్గర కూర్చొని, "ఎక్కడికి పోతున్నారు?" అని నన్ను ప్రశ్నించాడు. "వైజాగ్ వెళ్తున్నా" నని చెప్పాను. "మీస్వగ్రామమేనా?"

"కాదు" "అయితే, ఉద్యోగమేమిటి?"

"లా" చదువుతున్నానండి" అనగానే ప్రక్కనేవున్న అమ్మాయి నావైపు వోరగా చూచింది. చూచీచూడగానే నాశరీరం Automatic mechinary (పులకరం) అయిపోయింది. Ever ready battery మోస్తరుగా నాకళ్లు ఆమెవైపుకి ఫోకస్ చేశాయి. మాట్లాడుదామా వద్దాఅని సందేహం తోచింది. కాని ఎప్పుడో H. W. Long fellow నా చెవులో ధ్వనిని "Act-act in the living present" అనిహాపార్ యింజక్షన్ యిచ్చాడు. ప్రక్కనున్నాయనమాత్రం నాఅభినయం కనిపెడ్తునా. అదేమిటోగాని ఆఅమ్మాయి చూపులు ఆమాయికత్వాన్ని తెలియజేశాయి. నాగరికత అంతగా కనిపించనప్పటికి అతివ ఆకర్షణీయంగానే వుంది.